## కళ్యాణదుర్గంలో డ్రోన్ అధారిత పోలీసింగ్..



పోలీసులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు మరియు కళ్యాణదుర్గం పట్టణ సీఐ యువరాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మోడల్‌స్కూల్ నందు కళ్యాణదుర్గం నియోజకవర్గ పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి కళ్యాణదుర్గం సబ్ డివిజన్లోని అన్ని పోలీస్‌స్టేషన్లో డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని నేర నియంత్రణ మరియు శాంతి భద్రతల పర్యవేక్షణ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఈ–సర్వీలియన్స్ నుండి వచ్చిన డ్రోన్ శిక్షకుడు వీరేంద్ర, కంబదురు ఎస్సై, సర్కిల్ పరిధిలోని వివిధ పోలీసు సిబ్బంది 30మంది వరకు పాల్గొన్నారు.

## విద్యుదాఘాదం తో చిన్నారి మృతి

**డి.హిరేహాళ్, మార్చి 12 ప్రభాతవార్త:**



విద్యుదాఘాదంతో మృతి చెందిన అర్పిత (5)

విద్యుదాఘాదంకు గురై చిన్నారి అర్పిత (5) మృతి చెందిన ఘటన బుధవారం డి.హిరేహాళ్ మండలం మురిడి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తిప్పేస్వామి, రూతమ్మ దంపతుల మూడవ కుమార్తె పాఠశాలకు వెళ్ళి వచ్చింది, స్నానం చేసేందుకు బాత్రూంకి వెళ్ళిన చిన్నారి బాత్ రూం తలుపు తాకగానే అప్పటికే తెగిన విద్యుత్ తీగలు తలుపుపై తలుపుపై పడి ఉండడంతో ఘటన చోటు చేసుకుందని చెప్పారు. ఇంటి పనులు చేసుకొంటున్న చిన్నారి తల్లి స్నానానికి వెళ్ళిన కూతురు ఎంతసేపటికి రాకపోవడంతో బాత్ రూం వద్దకు వెళ్ళి చూడగా చిన్నారి కింద పడి ఉండడం గమనించి చికిత్స కొసం రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలపడం జరిగింది. మృతి చెందిన చిన్నారి తండ్రి బెంగళూరు పట్టణంకు వలస వెళ్ళి కూలీ పనులతో కుటుంబాన్ని పోషించుకఉంటున్నారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. డి.హిరేహాళ్ పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలంకు చేరుకుని మృతురాలి తల్లి ఫిర్యాదు మేరక దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

## సమస్యల పరిష్కారానికై మరో పోరాటానికి మున్సిపల్ కార్మికులు సంసిద్ధం... సిఐటియు



డిఈకి వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు మరియు కార్మికులు.

**రాయదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త:**

పట్టణంలోని పురపాలక సంఘంలలో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి స్థానిక సమస్యలపై పోరాటాలను కొనసాగించడానికి కార్మికులు సంసిద్ధం అవుతున్నారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున తెలిపారు. బుధవారం స్థానిక పారిశుద్ధ్య మరియు ఇంజనీరంగ్ కార్మికులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఈకి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం పురపాలక సంఘంలో అనేక సంవత్సరాలుగా అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు పరిష్కరించాలని అనేమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని, అందుకోసమే మరో పారటానికి సంసిద్ధం కావాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ప్రధానంగా మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వడంలో దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికి వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడం లేదని, అదే విధంగా రాయదుర్గం పట్టణ విస్తరణకు అనుగుణంగా, పారిశుద్ధ్యని మెరుగు పరచడం కోసం అదనంగా కార్మికులను తీసుకోవాలని అనేక సంవత్సరాల నుండి అడుగుతున్న నేటికి ఒక కార్మికులను కూడా తీసుకున్నటువంటి పాపాన పోలేదని తెలిపారు. కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వల్ల ప్రస్తుతం ఉన్న కార్మికులపై పని భారం అధికమైందని, దీనివల్ల కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారని, లక్షల రూపాయలు ఖర్చుచేసి వారి ఆరోగ్యాన్ని బాగు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అదే విధంగా కనీసం కార్మికులకు సకాలంలో పనిముట్లు అందించమని అనేకసార్లు విన్నవించుకున్న కేవలం చీపురులు మాత్రమే ఇచ్చి మిగతా పరికరాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా పనిచేస్తారో మున్సిపల్ అధికారులే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కావున ఇప్పటికైనా మున్సిపల్ అదికారులు స్పందించి తక్షణమే స్థానిక సమస్యలను ఈ నెల 16వ తేదీలోపు తీర్చాలని లేనిపక్షంలో కార్మికులందరూ విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష కార్యక్రమాన్ని ప్రారంబిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వర్కర్స్ అండ్‌ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి రాము, ఇంజనీరింగ్ కార్మాకుల యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, కార్మికలు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో డ్రోన్ ఆధారిత పోలిసింగ్...



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న సీఐ జయనాయక్.

**రాయదుర్గం రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డివిజనల్ డిఎస్పీ రవిబాబు మరియు రాయదుర్గం పట్టణ సీఐ జె.జయనాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ ప్లేస్ నందు రాయదుర్గం నియోజకవర్గం పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి కళ్యాణదుర్గం సబ్ డివిజన్లోని అన్నీ పోలీస్ స్టేషన్లో డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని నేర నియంత్రణ మరియు శాంతి భద్రతల పర్యవేక్షణ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఈ–సెర్వేలియన్స్ నుండి వచ్చిన డ్రోన్ శిక్షకుడు వీరేంద్ర, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, గుమ్మఘట్ట ఎస్సైలు, సర్కిల్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన 40మంది సిబ్బంది పాల్గొన్నారు.



నూతనంగా ప్రతిష్ఠించిన శివలింగం

## భక్తి శ్రద్దల మధ్య శివలింగం ప్రతిష్టాపన

**హిందూపురం మార్చి 12 ప్రభాతవార్త**

వైభవంగా శివ లింగ ప్రతిష్టాపన హిందూపురం పట్టణంలోని శ్రీ బాలాజీ నగర్ లో వెలసిన శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది మొదట శివలింగానికి నవగ్రహ శాంతి హోమాలు పంచామృత



కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

విశేష అభిషేకాలు చేశారు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల నడుమ శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, ఆంజనేయులు, ప్రకాష్, నామ రవి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



జెండా ఆవిష్కరిస్తున్న దీపిక

## ఘనంగా వైసిపి ఆవిర్భావ వేడుకలు

**హిందూపురం టౌన్ మార్చి 12 ప్రభాతవార్త**

ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని హిందూపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక అన్నారు బుధవారం వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆమె జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నా లేకున్నా ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటామని ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాడుతూనే ఉంటుందని అన్నారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చి తీరుతుందని అన్నారు వైఎస్ఆర్సిపి ఏర్పడిన అనతి కాలంలోనే దేశంలోనే ప్రధాన పార్టీగా అవతరించిందని దీనికంత రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలె కారణమని పార్టీని తమ భుజస్కందాలపై వేసుకుని నడిపిస్తున్నారని అన్నారు హిందూపురంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని కార్యకర్తలు నాయకులు ప్రజలు తమ సమస్యలు వచ్చి చెప్పుకునేందుకు నిత్యం అందుబాటులో ఉంటున్నామని అన్నారు అనంతరం పుట్టపర్తిలో జరిగే యువ పోరు కార్యక్రమానికి భారీ కాన్వాయ్ తో వెళ్లారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

**శెట్టూరు, మార్చి 12 ప్రభాతవార్త.**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ వార్షికోత్సవమును ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీపీ సోమనాథ రెడ్డి, మండల కన్వీనర్ యం.యస్. హనుమంత రాయుడుఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా మహానేత కీ.శే. డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ దొడ్లో తిప్పేస్వామి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, బోయ వీరాంజనేయులు, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహాబలి, మాజీ సర్పంచ్ గొల్ల వీరభద్ర,మిద్దె సుధాకర్, చటాకుల రామాంజినేయులు, మెంబర్ లింగప్ప, టైలర్ వన్నూరుస్వామి,బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు ముచ్చర్లపల్లి విజయ్ కుమార్,సిద్ధం నాగేంద్ర రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, జింకల నాగరాజు, జీవన్ గోపాల్ రెడ్డి, సిద్ధం నవీన్ రెడ్డి,మూలింటి బాలకృష్ణ, నరసింహ,మాల ఆనంద్, ఆశీమ్,చింతర్లపల్లి గోవింద్,యువకులు ఉదయ్ కుమార్, బొగ్గుల మారుతి,ఎమ్మెస్ బాబు,దొనపల్లి కిష్టప్ప,మల్లెల వన్నూరుస్వామి,మల్లెల నరసింహ, అనుంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరయి నూతన వదువరులను ఆశీర్వదించిన దేవినేని ధర్మతేజ

**బ్రహ్మ సముద్రం.మార్చ్ 13 ప్రభాతవార్త**



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని గొంచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు చిత్తయ్య ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె శృతి వెడ్స్ హరికృష్ణల వివాహ వేడుకకు తెలుగు దేశంపార్టీ నాయకుడు ఆమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు ధర్మ తేజహాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అనంతరం పడమటి కోడిపల్లిలో టిడిపి కార్యకర్త కుమార్ కుమారుడు కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపి రమేష్, సర్పంచ్ మల్లి, మాజీ ఎంపీపీ మంజుల వన్నూరుస్వామి, మాజీ ఉప సర్పంచ్ దొణతిమ్మ, డీలర్స్ లచ్చప్ప, వెంకటప్ప, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన నూతిమడుగు విద్యార్థులు

**కంబదూరు, మార్చి 12, ప్రభాతవార్త**



స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు

కంబదూరు మండలం నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హర్షియ, కార్తీక్ అనే ఇద్దరు విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి బుధవారం మీడియాకు తెలిపారు. పరీక్ష ఆధారంగా విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా ఎంతోమంది పరీక్షల్లో పోటీపడిన నూతిమడుగు విద్యార్థులు మెరిట్ స్కాలర్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది హర్ష వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులకు 5 సంవత్సరాల పాటు ప్రతి ఏటా రూ.12 వేల రూపాయలు స్కాలర్ షిప్ కింద ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలియజేశారు.

## ఉపాధి కూలీల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని యర్రంపల్లి,గరుడాపురం శెట్టూరు మండలం యాటకల్లు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వి. రాంభూపాల్ మాట్లాడుతూ యాటకల్లు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు 10, గరుడాపురంలో 6 వారాలుగా బిల్లులు పడలేదన్నారు. ప్రతిరోజు పని చెస్తే గుంతలు త్రవ్వడానికి ఉపయోగించే గణపాలు పదను పెట్టడానికి 60 రూపాయల నుండి 100 రూపాయలు చెల్లించాలి నెలలకొద్ది బిల్లులను చెల్లించకపోతే వారి జీవనం ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు. ఓ వైపు బిల్లులు పడక ఇబ్బందులు పడుతున్న కూలీలను మీపని దినాలు పూర్తయ్యాయని పనులు నిలిపివేస్తున్నారు. కనీసం త్రాగునీరు అందించకుండా వారిని ఇబ్బందులుగురిచేస్తున్నారు. జిల్లాలో కరువు పరిస్థితులను బట్టి ప్రతి గ్రామంలో ఉపాధికూలీల సంఖ్యఎక్కువ ఉన్నప్పటికీ వారిసరైన సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వున్నారు.. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు స్పందించాలని కూలీల దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు అలాంటి వారికి బిల్లులను మంజూరు చేయకపోవడం భాదాకరం అన్నారు ఇప్పటికైన అధికారులు పేపర్ లకు ప్రకటనల ద్వారా బిల్లులు ఇస్తామంటున్నారు కానీ ఇవ్వకుండా కాలయాపన చెస్తున్నారు..పది సంవత్సరాల క్రితం ఇచ్చిన పనిముట్లే తప్ప నేటి వరకు ఇవ్వని పరిస్థితులు చూస్తున్నాం.ఉపాధికూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని,ఎక్కువ పనిదినాలు కల్పించాలి,బకాయి పడ్డ బిల్లులను చెల్లించాలి, దూరప్రాంతాలకు వెళ్లడానికి ఆటో ఛార్జీలు చెల్లించాలి ,పనిముట్లు ఇవ్వాలి, అదనపు పని దినాలు కల్పించాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఎర్పాటు చేయాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్, సిపిఎం నాయకులు రంగనాథ్, రఘు,వంశీ,శోము,మూర్తి,శివ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం

**లేపాక్షి, మార్చి 12 ప్రభాతవార్త**



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



పుట్టపర్తి యువత పోరులో పాల్గొన్న వైకాపా నేతలు

మండల కేంద్రమైన లేపాక్షిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కన్వీనర్ నిస్సార్ అహ్మద్, మండల ఉపాధ్యక్షుడు అంజనరెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. చెప్పిన సమయానికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందచేయడం జరిగిందన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు దాటినా సూపర్‌సిక్స్ పథకాలను సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. అనంతరం పుట్టపర్తిలోని కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమానికి అధిక సంఖ్యలో వైకాపా నేతలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు కిషన్, బోర్ల అంజినరెడ్డి, కో ఆప్షన్ బషీర్, మాజీ ఎంపిపి హనోక్, చలపతి, మల్లన్న, మాధవరెడ్డి, మైదుగోళం రామాంజి, రవీందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మానేంపల్లి రామాంజినేయులు, భాస్కర్‌రెడ్డి, ఈడిగ శ్రీనివాసులు, కొండూరు రామకృష్ణారెడ్డి, నరసింహప్ప, కల్లూరు నాగిరెడ్డి, నరస, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే వైకాపా ధ్యేయం

**-గోరంట్లలో ఘనంగా వైకాపా 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ చేతుల మీదుగా కార్యక్రమాలు**

**గోరంట్ల, మార్చి 12 ప్రభాతవార్త**



వైఎస్ఆర్ విగ్రహం వద్ద అభివాదం చేస్తున్న మాజీమంత్రి ఉషశ్రీచరణ్

పట్టణంలోని గుమ్మయ్యగారిపల్లి నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీచరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుమ్మయ్యగారిపల్లి కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని ప్రియతమనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించారని ప్రజల కోసం అనునిత్యం పార్టీ ప్రజల్లోనే వుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్, జిల్లా అధికారప్రతినిధి మేదరశంకర, జిల్లాఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, మండల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, మాజీ ఎంపిపి ఫకృద్దీన్, బాబావలి, రాణాప్రతాప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికను పరిరక్షించాలని కమీషనర్‌కు వినతి

**గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త**



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పట్టణ శివారులోని వక్కలకుంట సమీపంలో వున్న హిందూ స్మశాన వాటిక కబ్జాకు గురి కాకుండా పరిరక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు దాసరివీధికాలనీ ప్రజలు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు సునీల్, రంగయ్య, తదితరులు మాట్లాడుతూ స్మశానవాటిక కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, స్మశానవాటి వద్ద సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వారు కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది

**-గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి**

**-ఉరవకొండలో ఘనంగా ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి**

**ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త**



ఆది జగద్గురు రేణుకాచార్య గురించి వివరిస్తున్న గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి



ఆది జగద్గురు రేణుకాచార్య చిత్రం పటంవద్ద నివాళులర్పిస్తున్న వీరశైవ సమాజం పెద్దలు

ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆది జగద్గురు రేణుకాచార్యుల చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఉత్తరాధికారి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మంలో స్పష్టమైన మార్పును తీసుకొచ్చిన వీరశైవ ధర్మ సంస్థాపన చేసిన మొట్టమొదటి వారు రేణుకాచార్యులని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ప్రతి వీరశైవుడు తనకు తాను వీరశైవ ధర్మం గుర్తించి పూర్తిగా తెలుసుకొని ఆచరించి భావితరాలకు తెలుపుతూ ముందుకు సాగాలన్నారు. వీరశైవ మతంలోని అన్ని ఉప కులాలు ఐక్యంగా సంఘటితమై వీరశైవ ధర్మ సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ద్వైత, అద్వైత ఆధ్యాత్మిక విషయాలను ఈ సందర్బంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల వీరేష్‌స్వామి, ఆమిద్యాల యోగిస్వామి, మఠం కిరణ్‌స్వామి, మఠం రామలింగస్వామి, పాటిల్ నాగనగౌడ్, దేశాయి గంగాధర్, చంద్రిక మల్లికార్జున, ఆర్డీటీ మల్లికార్జున, పాటిల్ నిరంజన్‌గౌడ్, దేశాయి వీరేష్, చీకలగుర్కి బొజ్జప్ప, సత్యనారాయణ, జయరామిరెడ్డి, దేశాయి ఎర్రిస్వామి, దేశాయి మహేష్, టీచర్ రాజశేఖర్, దేశాయి సందీప్, పాటిల్ భువనేశ్వర్‌గౌడ్, గూళ్యపాలెం విజయ్‌కుమార్, బూదగవి నవీన్, నీలకంఠ, గుణ, ఆర్టీసీ శంకర్‌గౌడ్, కొనకొండ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను పొలం పిలుస్తోంది

**అగళి, మార్చి 12 ప్రభాతవార్త**



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న ఏఓ

మండల పరిధి లోని ఇనగలూరు, అగళి, మధూడి, ఇరిగేపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శేఖర్ నాయక్ రైతులు పొలాలకెళ్లి అవగాహన కల్పించారు. రైతులకు సాంకేతిక సలహాలతోపాటు సూచనలను ఇచ్చారు. రబి పంట, సస్యరక్షణ, రాగిపంట విస్తీర్ణం పెంచమని రైతులకు వివరించారు. రబి పంటలో ఎరువులు ఎలా వాడాలి, సేంద్రీయ వ్యవసాయ పద్దతులపై అవగాహన కల్పించారు. మండలంలో రైతులకు గుర్తింపు కార్డును ఇస్తున్నారని, ఏపిఎఫ్ఆర్ఎస్ ఇంత వరకు మండలంలో 4,227 మంది రైతులకు ఈ కార్యక్రమంలో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన రైతులకు కూడా సత్వరమే రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఎపిఎఫ్ఆర్ఎస్ నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులు బందువుల ఇంటికో, ఏదేని ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఫోన్‌లో ఓటిపి ద్వారా కూడా నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. ఆధార్‌కార్డు మాదిరిగానే రైతులకు కొత్త సంఖ్యగల కార్డును ఇస్తారని, ఈ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పిఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడి, రైతు భరోసా, రైతు భీమా, పంట రుణాలు, సబ్సిడి ఎరువులు, విత్తనాలు మందులు, పనిముట్లు, ట్రాక్టర్లు, ట్రిల్లర్లు ఇలాంటివి వస్తాయని రైతులు తప్పకుండా ఈ కార్డులో పేర్లు నమోదు చేయించుకోవాలని ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



అబ్దుల్ రహీంను సన్మానిస్తున్న ఎంపీడీవో తదితరులు

**హిందూపురం టౌన్ మార్చి 12 ప్రభాతవార్త**

హిందూపురం రూరల్ బెవినహల్లి గ్రామ సచివాలయం నందు పశుసంవర్ధక సహాయకునిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అబ్దుల్ రహీం కు ఇటీవల ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టర్ రేట్ ప్రధానం చేసింది దీంతో బుధవారం తూముకుంట గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి కేంచరాయప్ప ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కేంచరాయప్ప మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో పనిచేసే చిరు ఉద్యోగి సేవలను గుర్తించి డాక్టర్ ప్రధానం చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో శివకుమార్, సర్పంచ్ రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు వేసి నెలలు గడుస్తున్న అందని బిల్లులు!



కల్వర్టుపై సీసీ రోడ్డు వేసిన దృశ్యం

**అమరాపురం మార్చి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నుండి పుల్లికుంట గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు మధ్యలో బుడ్డజ్జి వంకపై రోడ్డు గుంతల మయం కావడంతో దీనిపై సిసి రోడ్డు వేసి నెలలు గడుస్తున్నా కూడా బిల్లులు మంజూరు కాలేదని సంబంధిత గుత్తేదారు నాగరాజుప్ప ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు గుంతలమై వంకపై వెళ్ళుటకు వాహన చోధకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆయన పేర్కొన్నారు.15 ఆర్థిక నిధులు క్రింద 70 వేల రూపాయలకు ఈ పనులను చేపట్టడానికి నిధులను కేటాయిస్తామని అధికారులు చెప్పారని తక్షణం పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు బిల్లులు రాలేదని అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిందన్నారు. ట్రెజరీలో కూడా బిల్లు పాస్ అయినట్లు చూపుతోందని అయితే తన ఖాతాకు డబ్బులు పడలేదని నాగరాజప్పపేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని దీనికి సంబంధించిన బిల్లులను అందజేయాలని ఆయన కోరారు.

03ATP12_03ATP12.qxd 12-03-2025 PM 11:48 Page 1



# అనంతపురంలో దివ్యాంగులకు ఉత్సాహాన్ని కల్పించే పారిశ్రామిక అభివృద్ధి

అనంతపురం న్యూటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

దివ్యాంగులకు పారిశ్రామికత, ఉపాధి ద్వారా సాధికారత కల్పించడంలో భాగంగా, సాక్షమ్ మద్దతుతో ఇంటిగ్రేటివ్ దివ్యాంగ్‌జాన్ ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ (ఐడియా) అనంతపురంలో దివ్యాంగులకు పారిశ్రామిక అభివృద్ధి ప్రోగ్రామ్ (ఈడిపి)ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం అనంతపురం, ఆంధ్రప్రదేశ్ లోని దివ్యాంగ సేవ కేంద్రమైన శ్రీ విద్యారాణయ విద్యాపీఠం, కోవూర్‌నగర్‌లో జరుగుతున్నది.

ఈ కార్యక్రమంలో 60 మంది దివ్యాంగ వ్యాపారులు పాల్గొని, తమ వ్యాపారాలను ప్రారంభించడానికి, నిలబెట్టడానికి అవసరమైన నైపుణ్యాలతో శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ ప్రోగ్రామ్ 2025 మార్చి 16 వరకు సాగనుంది. ఈ కార్యక్రమం విభిన్న అంశాలను కవర్ చేస్తూ వ్యాపార శిక్షణను అందిస్తోంది. ఈ శిక్షణలో దివ్యాంగులకు వ్యాపారాలు ప్రారంభిం చడానికి, బీజ నిధులు, మార్కెటింగ్ లింకేజ్ లు, దీర్ఘకాలిక మెంటార్‌షిప్‌ను అందించడం ద్వారా వారికి వ్యాపార ప్రొప్రై టర్స్, నైపుణ్య యాజమాన్యంగా ఎదగడానికి అవకాశాలు కల్పించడం జరుగు తుంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా, అనంతపురం దివ్యాం గుల సంక్షేమ సహాయక డైరెక్టర్ బి. వినోద్, సాక్షమ్ జిల్లా అధ్యక్షుడు సుంకు వేణు గోపాల్, ఐడియా ఆపరేషన్స్ డైరెక్టర్ పంకజ్ మేఘంధిరత్నా, మరియు నిదీశి శిక్షకుడు డా.వీరామ్మురళీధరరెడ్డి ఇచ్చి, ఈ అవకాశాన్ని వినియోగి ంచుకొని ఒక స్థిరమైన జీవనాధారాన్ని నిర్మించుకోవాలని పాల్గొన్న వారిని ప్రోత్సహిం చారు. ఐడియా దివ్యాంగ్‌జాన్ వ్యాపారుల ఆత్మనిర్భరతను ప్రోత్స హించే దిశగా ముందడుగు వేసింది. గత నాలుగు సంవత్సరాల్లో, 1,250 కంటే ఎక్కువ దివ్యాంగ వ్యాపారులను శిక్షణ ఇచ్చి మద్దతు అందించింది. శిక్షణతో పాటు, ఐడియా 'ధన్ నెట్‌వర్క్"ని అభివృద్ధి చేసి, దివ్యాంగ వ్యాపా రుల మధ్య సహకారం మరియు వ్యాపార అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఈ కార్యాచరణకు ప్రేరణ ఇవ్వడంలో ఐడియా యొక్క వ్యవస్థాపకుడు మరియు దినివీ మల్లికార్జున ఐత, కర్నూల్, ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన వ్యక్తి, ప్రెసిడెంట్ అవార్డ్ అందుకున్న వారు. ఆయన లక్ష్యం భారతదేశాన్ని ప్రపం చంలోనే సమగ్ర దేశంగా మార్చడం, ప్రతి దివ్యాంగుడికి ఆర్థిక అవకాశాలు, పారిశ్రామికత మరియు ఉపాధి ప్రాప్తి చేయాలన్నారు.

# నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తగిన ఏర్పాట్లు చేయండి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనా రాయణరెడ్డికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతిపత్రం అందించారు. బుధ వారం ఆమె దేవాదాయ శాఖ మంత్రిని కలిసి నియోజకవర్గ పరిధిలోని నార్పల గూగూడు ఉత్స వాలు, శింగనమలలోని వృషశృంగ మునీశ్వర దేవాల యం, బికెఎస్ దేవరకొండ, కొండమీద రాయుడు దేవాలయం అభివృద్ధికి ఏర్పాట్లు చేయాలని, గూగూడు కుళ్లాయిస్వామి ఉత్స వాలకు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని, వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుం డా పర్యటక పుణ్యక్షేత్రంగా గుర్తింపు ఇవ్వాలని కోరారు. మం డల కేంద్రంలోని వృషశృంగ మ ని దేవాలయానికి రోడ్డు సౌకర్యం కల్పించి దేవాలయం అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని బుక్క రాయ సముద్రం దేవాలయం భూములకు సంబంధించి ఆక్రమణలు తొలగించి భక్తులకు గిరి ప్రదక్షిణ కొరకు సౌకర్యాలు కల్పించాలని భారతదేశం లోని అరుణాచలం అఖండ జ్యోతి తర్వాత మొదటిసారిగా ఇక్కడ అఖండ జ్యోతి ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు విన్న మంత్రి వాటిపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



మంత్రికి వినతి పత్రం అంద జేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# వైఎస్ఆర్‌సిపి ఎప్పుడూ ప్రజలకు తోడుగా ఉంటుంది

## - మళ్లీ వచ్చేది మన పార్టీనే - వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, మండల నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి 15వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు శింగనమల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, వైసిపి మండల నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి స్థాపించి 15 ఏళ్ళు అవుతోందని, ఈ 14 ఏళ్ల వైఎస్ఆర్‌సిపి ప్రయాణంలో మొదటి రోజు నుంచి ఈ పార్టీ పుట్టింది కష్టాల్లో నుంచి ప్రజల కష్టాలను వైఎస్ఆర్‌సిపి తమ కష్టాలుగా భావించి ప్రజల తరుపున పోరాటం చేస్తూ వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎస్.వి.నారాయణ, గురు రెడ్డి, పూల ప్రకాష్, అలీబాషా, శ్రీకాంత్‌రెడ్డి, మత్స్యసంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, బెస్త ప్రసాద్, నవీన్‌కుమార్, శివపురం వెంకటరమ ణ, రంగస్వామి, భాస్కర్‌రె డ్డి, ఎల్. రాజు, లక్ష్మినారాయణరెడ్డి, నాగవర్ధ న్‌రెడ్డి, నాగార్జున, అబ్దుల్లా, శీనా నాయక్, బెస్త గోపాల్, వెంకటప్ప, ఆదిశేషు, నాగ తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తు న్న వైసిపి నేతలు

# యూపీ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్పు చేయాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

అనంతపురం నగర పరిధిలోని యూపీ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్పు చేయాలని మంగళవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో డిఇఒను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....ఇటీవల 117 జీఓ రద్దు నేపథ్యంలో కొత్త విధి విధానాలను ప్రవేశ పెడుతూ 1 నుండి 5 తరగతులకు మోడల్ స్కూళ్లను, విద్యార్థుల సంఖ్య 6,7,8 తరగతులలో 60కి పైగా ఉంటే వాటిని ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించాలని, ఇటీవల అధికారులతో సన్నాహక మీటింగ్ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, నాయకులు జనార్ధన్, విరుపాక్షి గౌడ్, యుగంధర్, రాజన్న, రామకృష్ణ, రమేష్, నరసింహులు, ఎపిటిఎఫ్ నాయకులు ఓబులేసు, ఆదినారాయణ, రామానుజులు, నారాయణ నాయక్, తిరుపాల్ నాయక్, రవీంద్ర, లోకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫ్ ఆధ్వర్యంలో యువత పోరుకు బైక్ ర్యాలీ

అనంతపురం కల్చరల్ , మార్చి 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యువతపోరు కార్యక్రమంలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి యువత నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత నగరంఒలని 1వ డివిజన్ ఎర్రనేలకొట్టాల నుంచి శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్ మీదుగా జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుంది. అక్కడి నుంచి సప్తగిరి సర్కిల్, సంగమేష్ సర్కిల్ మీదుగా మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. ఈ బైక్ ర్యాలీలో ప్రజా వ్యతిరేకపాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. ౭బెక్ ర్యాలీలో కార్తీక్, శాషు, పవన్ కళ్యాణ్, సొహైల్, ఇద్రీష్, వసీం, దేవ, శవాలి, చరణ్, రేణు, కిరణ్ కుమార్, విశ్వ, తన్వీర్, అభిరాం, పవన్, దాదు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ సమాచారం అందించండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి

అనంతపురం వైద్యం మార్చి 12 ప్రభాతవార్తగర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రుల సమాచారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలులో భాగంగా జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో కంప్లైంట్ సెల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు స్కానింగ్ సెంటర్లలో వైద్యులు లింగ నిర్ధారణ చేస్తున్నారనే సమాచారాన్ని 08554 22 8234 నెంబర్ కు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సమాచారం ఇవ్వవచ్చని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. స్కానింగ్ నిర్వహించే సెంటర్లపై పటిష్టమైన నిఘా ఉంచుతామని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# జనసేన సభకు 50 వేల విరాళం



(పార్టీ ఆవిర్భావ సభకు 50 వేలు నగదు అందజేస్తున్న జనసేన కార్యకర్త చెరుకూరు రవితేజ)

అనంతపురం వైద్యం మార్చి 12 ప్రభాతవార్తఈనెల మార్చి 14న పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు అనంతపురం నగరంలోని పాపంపేటకు చెందిన చెరకూరు రవితేజ 50వేల నగదును జనసేన నగర అధ్యక్షుడు బాబు రావుకు విరాళంగా అందజేశా రు.పార్టీ ఆవిర్భావ సభకు వెల్లే జనసైనికుల రవాణా సౌకర్యార్థం ఈ సొమ్మును వినియోగించాలని దాత కోరారు. ఈ సందర్భంగా పలువురు జనసేన కార్యకర్తలు దాతను అభినందించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేస్తారని అందులో భాగంగా కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సొంత డబ్బులు పార్టీ కార్యక్రమాలకు విరాళంగా ఇస్తున్నారని గుర్తు చేశారు . ఈ కార్యక్రంలో జనసేన నాయకులు అంకె ఈశ్వరయ్య , మురళి, తాడలా సతీష్, మేకల రాకేష్, ఎన్డీ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల చెరువులో సబ్సిడి చేప పిల్లలు విడుదల



చెరువులో చేపల పిల్లలు వదులుతున్న దృశ్యం

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువులో బుధవారం సీడ్ స్టాకింగ్ కమిటీ ఆధ్వర్యంలో 40 శాతం సబ్సిడితో 2,77,000 చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ పక్కీరయ్య, తహశీల్దారు బ్రహ్మయ్య, డిప్యూటీ తహశీల్దారు పునీత్‌కుమార్, శింగనమల ఆయకట్టు సంఘం అధ్యక్షులు గార్లదిన్నె సత్యనారాయణ, సి.వెంకటేష్, ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మండల నగేష్, శింగనమల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ, కార్యదర్శి బెస్త పాపారాయుడు, ఫిషరింగ్ అసిస్టెంట్ సుధాకర్, మత్స్యసంఘం సభ్యులు కృష్ణమూర్తి, చిరంజీవి, రమణ, నాగరాజు, నల్లప్ప, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ విడుదల

అనంతపురం న్యూటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

జిల్లాలోని 26 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ మంజూరు చేసిందని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం రూ.16 లక్షల రూపాయలు ఎన్‌రోల్‌మెంట్ దామాషాలో ఆయా కళాశాలలకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులను నిబంధనల మేరకు వినియోగించుకొని, వాటి వివరాలను సంబంధిత ఎంఈఓల ఆమోదంతో టిసిఎస్ రూపొందించిన యాప్‌లో, ప్రబంద్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన టిడిపి నేతలు



వివాహ వేడుకల్లో టిడిపి నేతలు

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దుర్గాంజినేయ స్వామి కొండపై జరిగిన మాజీ ఎ ంపిటిసి కుళ్లాయప్ప అల్లుడు భార్గవ్ వాసవి కళ్యాణ మండపంలో టిడిపి సీనియర్ నాయకులు నాగముణి తముడు కుమారుడు బాబు వివాహ వేడుకలకు నియోజకవర్గ ద్వి సభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టిడి పి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, బికెఎస్ మండల కన్వీనర్ అశోక్, చితంబర దొర, మాసుల్ చంద్రమోహన్, గుర్రం లక్ష్మినారాయణ, లాయర్ నాగేంద్ర, బోయ సత్యనారాయణ, చెంద్రాయుడు, సి.వెంకటేష్, కోయగూర పెద్దన్న తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

# ఈనెల 22 23వ తేదీల్లో జరిగే జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి



ఏఐపియుసి ఆఫీస్ బ్యారర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాజారెడ్డి, తదితరులు

అనంతపురం మార్చి 12 ప్రభాతవార్త

ఈనెల 22,23వ తేదీన అనంతపురం నగరంలో ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జై రాజారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్ ల,ముఖ్య నాయకుల సమావేశంకు ఆ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీ కృష్ణుడు అధ్యక్షత వహించాడు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులను ఏఐటియుసి నాయకులను సైదాంతికంగా, అభ్యుదయంగా,రాజకీయంగా మానసికంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈ శిక్షణ తరగతులు దోహాద పడతాయి. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ కూడా ఈనెల 22, 23వ తేదీల్లో అనంతపురం శివారులో ఉన్నటువంటి కృష్ణ గార్డెన్లో నిర్వహిస్తున్నాం. కావున కార్మికులందరూ జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ రెండు రోజులు పాటు జరిగే కార్యశాలలు కు రాష్ట్ర నాయకత్వం,మేధావి వర్గం హాజరవుతారు. కేంద్రంలో రాష్ట్రంలో కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. దేశంలో నరేంద్ర మోడీ ఏమో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని పదేపదే చెప్తారు. మీరు చెప్తే అమలు చేసేది ఎవరు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న మీరే అమలు చేయాలి. కార్మికులకు చట్టబద్ధత కల్పించాలి. మున్సిపల్ కార్మికులందరికీ ఒకటే వేతనం ఇవ్వాలి. మెడికల్ రంగంలో పనిచేసే కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలి. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఆశ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.లారీ డ్రైవర్లు మరణిస్తే వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల పై కూటమి ప్రభుత్వం దౌర్జన్యాల్ని ఆపాలి. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశంలో కుటుంబ ప్రభుత్వం ఎక్కడ కూడా కార్మికుల పక్షాన ఆలోచించలేదు. కార్మికులకు బడ్జెట్ కేటాయించడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రతిపక్షంలో ఇచ్చినటువంటి హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి. రాబోయే రోజుల్లో వైసిపి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందని ఈ సందర్భంగా ప్రభుత్వంను హెచరించడం జరిగింది. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని ఇప్పటికైనా ఆపి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. నారా లోకేష్ పాలన ఆపి ప్రజా సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించాలి. చంద్రబాబు నాయుడు గారు పరిశ్రమలు ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావాలని సందర్భంగా హితవు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, జిల్లా ఆఫీస్ బేరర్లు జి చిరంజీవి,సి.రాజు,నాగవేణి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్, మున్సిపల్ యూనియన్ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ నాగేంద్రబాబు,శివకృష్ణ, తిరుమలయ్య,ఎర్రప్ప, హమాలీ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాషా,నారాయణ,రాము,లారీ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్,నాయకులు సైపుల్ల,ఆటో డ్రైవర్ జిల్లా కోశాధికారి కృష్ణ నాయక్, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాయకులు శీలీ.బాషా, ఆటో యూనియన్ నాయకులు రమేష్,స్కూల్ స్వీపర్స్ వాచ్మెన్లు హసేన్,లక్ష్మీదేవి,శివ,మెడికల్ యూనియన్ నాయకులు నల్లమ్మ,రామాంజనేయులు,భార్గవి, మంజుల,లక్ష్మీదేవి,ఫమిద, ప్రమిళ,వన్నూరు సాబ్, ఆర్టీసీ పోటర్స్ నాయకులు నాగరాజ్,షేక్షావలి,గుంతకల్ హమాలీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అరటి రైతులను దళారుల నుండి కాపాడండి

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున



డిఆర్ఓకు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

అనంతపురం మార్చి 12 ప్రభాకవార్త

జ్తిల్లా వ్యాప్తంగా ఉన్న అరటి రైతులు దళారుల నుండి ఎదుర్కొంటున్న సమస్యల పైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోలను కలసి అరటి పండించే రైతులు దళారుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినితిపత్రం సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆరటీ రైతుల పరిస్థితులు చాలాఅధ్వాన్నంగాఉందిని ఒక్కోరైతు ఎకరా, రెండు ఎకరములు స్వంత పొలంతో పాటు ప్రక్కన ఉన్న మూడు,నాల్గు ఎకరములు కౌలుతీసుకోని ఆరుగాలం శ్రమించి కష్టపడి భూములకు జెసిబి లతో మట్టిని తోలి పశువులు ఎరువులుతో దుక్కి దున్ని ప్రైవేట్ షాపులునుంచి అధిక ధరలకు డ్రిప్పు పరికరాలు తీసుకొని వేసవికాలంలోనే అరటి మొక్కలు నాటుకొని లక్షలాది రూపాయలు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డికి అప్పులు తీసుకొని పంటల సాగు చేసి గిట్టుబాటుఅయే ధరకోసము ఎదురుచూస్తుంటే అరటి కొనుగోలుచేసే కంపెనీలతో దళారులు కుమ్మక్కైధరలు అమాంతంగా తగ్గించేస్తున్నారని గత15రోజుల క్రింద టన్ను అరటి ధర రూ.27 వేలు వుంటే ప్రస్తుతం ధర రూ. 14 వేలుకు ధర పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో నష్టాలపాలౌతున్నారని కన్నీటి గాధ అంతా ఇంతా కాదన్నారు. రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుఖ్ఖానికి గురౌతున్నారని అరటి తోట రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి దళారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండు చేశారు. దళారుల బెడద లేకుండ చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని అరటితోట రైతు నుండి ప్రభుత్వమే టన్నుకు రూ. 27 వేలకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, జిల్లా కౌలు సంఘం అధ్యక్షులు వీటీ రామాంజనేయులు రైతు సంఘం నాయకులు గోపాలు పాల్గొనడం జరిగింది.

# రాస్ దివ్యాంగుల పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ

అనంతపురం వైద్యం మార్చి 12 ప్రభాతవార్త

ఎన్‌కేసీ సేవా సమితి ఆధ్వర్యంలో రాస్ దివ్యాంగుల పాఠశాలకు బుధవారం వాటర్ ప్యూరిఫైర్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకులు గుంటి మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి పరదేశి నాయుడు, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు కె.పి. రాజులు ముఖ్యఅతిథులుగా హాజరై వాటర్ ప్యూరిఫైర్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో ప్రతిఒ క్కరూ సేవాభావాన్ని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు.

దివ్యాంగుల పట్ల మాన వత దృక్పథంతో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దివ్యాంగులను తీర్చిదిద్దుతున్న రాస్ పాఠశాల ప్రతినిధులను, వారి అవసరాలను తెలుసుకొని తమ వంతు సహాయ సహకా రాలు అంది స్తున్న ఎన్‌కేసీ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్. కమ లనాథ్‌ను ప్రత్యేకం గా అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా అధ్యక్షులు రియాజుద్దీన్, సభ్యులు సి. శ్రీకాంత్, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ ప్రతినిధులు సాకే సుధాకర్, శంకర్ రెడ్డి, పవన్ లింగాల, సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రారంభిస్తున్న దృశ్యం

# మండల వైద్యాధికారిగా డా.రోహినాథ్



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న డాక్టర్ రోహినాథ్

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిహెచ్‌సి వైద్యాధికారిగా రోహినాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి ప్రజలు వచ్చి సిహెచ్‌సిలో అందే వైద్య సేవలను మరింత ఉపయోగించుకునే విధంగా కృషి చేస్తానని, ఇందుకుగాను వైద్య సిబ్బంది, ప్రజలు తనకు సహకారం అందించాలని తెలిపారు. గతంలో తాను గుంతకల్లు, పామిడిలో వైద్యాధికారిగా సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతోమాట్లాడుతూ.. తాము పని చేస్తున్న ఆసుపత్రిని ఇంటికంటే మరింత శుభ్రంగా ఉ ంచుకోవాలని ఆయన తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే తప్పక పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

# వైసిపితోనే పంచాయితీల అభివృద్ధి సాధ్యమైంది

## రాజీవ్ కాలనీలో వైసిపి ఆవిర్భావ వేడుకల్లో నేతలు



రాజీవ్ కాలనీలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం వైసిపి పాలనలో సాకారమైందని సర్పంచు ఆశాబీ, మాజీ సర్పంచు హుస్సేన్, జిల్లాప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. వైసిపి ఆవిర్భావం సందర్భంగా బుధవారం పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కటింగ్ నిర్వహించి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు ఆశాబి, జిల్లాప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచు హుస్సేన్‌లు మాట్లాడుతూ.. రాజీవ్‌కాలనీ ఆవిర్భావం నుంచి జరగని అభివృద్ధి ఐదేళ్ల వైసిపి పాలనలో మాజీ ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి చేసి చూపించారన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పంచాయితీలో రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశారన్నారు. అన్ని వర్గాలకు వైఎస్ఆర్‌సిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి మల్లెల వేణుగోపాల్, వైసిపి నేతలు అంజి, రహీమ్, పసలూరి ఓబులేసు, రంగయ్య, పెయింటర్ శీన తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU
I.A.1206/24, I.A.1207/24, I.A.1208/24 in O.S.No: 131/2015
Between :
Pogaku khader vali sab and Others ...Petitioners/ Plaintiffs
and
Pogaku Jaithun Bee and others ...Respondants/ Defendants
Notice to Respondant No:13
R13: Dilshad W/o Sadik vali, R/at D.NO: 1/21, Mahammadabad, Amadagur mandal.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 20/03/2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B.Vijayakumar, Advocate.
Anantapuramu, Cell: 9440286003

In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU
I.A.543/2024 and I.A.544/2024 in O.S.No: 84/2018
Between :
Yalamanchi Govindu and another ...Petitioners/ Plaintiffs
and
Y.Kesanna and others.. ...Respondants/ Defendants
Notice to Respondant No:2,7 and 10
R2: Y.Shiva Shankar S/o Y.Sathyanarayana, R/of Chinnampalli Village, Anantapuramu Mandal.
R7: Rama Subbamma D/o Sathyanarayana, R/of Kathrimala Village, Pamidi Mandal, Anantapuramu Dist.
R10: K.Nallappa S/o Pothanna, R/of Chinnampalli village, Anantapuram Mandal
పై నెంబరు కేసులో I.A.NO. 543/2024 and I.A.NO.544/2024 నెంబర్లలో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 20/03/2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
S.K.Narendra Reddy, Advocate.
Anantapuramu, Cell: 9059502469

శ్రీ గంగాభవానీ దేవత దేవాలయము
గంగాదేవిపల్లి గ్రామము, తాడిపత్రి మండలము, అనంతపురము జిల్లా.
ప్రకటన
తేది : 13.03.2025
30.04.2025వ తేదీన ఉగాది పర్వదినము సందర్భముగా 29.03.2025వ తేదీ నుండి 31.03.2025వ తేదీ వరకు దేవాలయము వద్ద వివిధ పనులు అనగా విద్యుత్ అలంకరణ, తడికెల పందిర్లు, సున్నము పూతలు, క్యూలైన్లు ఏర్పాటు పూల డెకొరేషన్, సప్లయర్ సామానులు బాడుగకు యిచ్చుట పనులకు ఆసక్తికల వారి నుండి కొటేషన్స్ కోరడమైనది. కావున పై పనులు చేయుటకు ఆసక్తికల వారు తమ కొటేషన్స్‌ను ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 5 రోజుల లోపల దేవస్థాన కార్యాలయము నందు సమర్పించగలరు. ఇట్లు
కార్యనిర్వహణాధికారి, సెల్ : 9493374914

## జర్నలిస్టులకు నివాస స్థలంతో పాటు ఇళ్ళు నిర్మించండి.... కాలవ

రాయదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇంటి పట్టాలతో పాటు ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అభ్యర్థించారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాజధాని అమరావతి నగరం రాష్ట్రానికి పెద్ద ఆస్థి కాబోతోందని పేర్కొన్నారు. ఈ నగరం అన్ని ప్రాంతాల వారిదనే భావనను మరింత బలపరిచేలా జర్నలిస్టులతో పాటు ఎమ్మెల్యేలకు నివాస స్థలాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానైన హైదరాబాద్‌లో కూడా ఎమ్మెల్యేలకు అప్పట్లో నివాస స్థలాలు ఇవ్వడం జరిఇందని గుర్తుచేశారు. 2014-19లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ప్రతిపాదన చేశారన్నారు. విధివిధానాల రూపకల్పనకు అప్పట్లో ప్రత్యేక కమిటి వేశారన్నారు. రెండు, మూడు సార్లు చంద్రబాబు సమక్షంలో సమావేశమై చర్చించడం జరిగిందన్నారు. అప్పట్లో కార్యరూపం దాల్చలేదని, 2019లో వైకాపా అధికారంలోకి రావడంతో ఆ ప్రతిపాదనలు జగన్ బుట్టదాకలు చేశారన్నారు. మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అమరావతిలో రాజధాని నిర్మాణం పనులు పునఃప్రారంభం అయ్యాయన్నారు. రాష్ట్రానికి ప్రధాన ఆకర్షిణగా, ఆదాయ వనరుగా మారబోతున్న అమరావతి నగరంలో జర్నలిస్టులతో పాటు ఎమ్మెల్యేలకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టు లకు ఇంటి పట్టాలతో పాటు ఇళ్ళు నిర్మించాలని సంబంధిత మంత్రులకు కాలవ విజ్ఞప్తి చేశారు.



అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

## ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చి 12, ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని శాసనసభలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించారు. బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ సంక్షేమ పథకాలకు ప్రత్యేక మినహాయింపు ఇచ్చి 10 ఎకరాల రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ పరికరాలు 90 సబ్సిడీతో అందించారని గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం సబ్సిడీలలో కోతలు విధించడమే గాక పథకాలను సక్రమంగా అమలు చేయలేదన్నారు. పెద్ద రైతులకు 45 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతు లకు 50 శాతం సబ్సిడీ రాయితీతో మాత్రమే పరికరాలు అందించడం జరిగిందన్నా రు. ఉమ్మడి జిల్లా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని వ్యవసాయం పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఉమ్మడి జిల్లాను ఉద్యానవన పంటల హబ్‌గా మార్చాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నార న్నారు. రైతాంగ ప్రయోజ నాల కోసం పెద్ద రైతులకు సైతం 90 సబ్సిడీతో వ్యవ సాయ పరికరాలు అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 రాయితీతో డ్రిప్పు, స్పింకర్లు, వ్యవసాయ పరికరాలు అంది ంచే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని సింధూ రండ్డి కోరారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చే న్నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చాలనేదే ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆ దిశగా అడుగులు వేస్తామని తప్పకుండా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



అసెంబ్లీలో మాట్లాడుతు న్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

### - అసెంబ్లీలో ఎమ్మెల్యే దగ్గుపాటికి మంత్రి నారాయణ హామీ

అనంతపురం అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త

ఈ బడ్జెట్ లోనే అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన అసెంబ్లీలో పలు అంశాల మీద సుదీర్ఘంగా మాట్లాడారు. ముందుగా తుగ్లక్ చర్యలతో అధ్వాన్నంగా మారిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. తుగ్లక్ చెత్త పన్ను రద్దు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణాభివృద్ధికి 13వేల కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి మున్సిపాలిటి అభివృద్ధికి 5కోట్లు ఇవ్వడం వలన పట్టణాల్లో చాలా వరకు సమస్యలు తీరుతాయన్నారు. అమరావతికి గతంలో ఎప్పుడు లేని విధంగా భారీగా నిధులు వచ్చాయని, సుమారు 15వేలు కోట్ల నిధులు వచ్చాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనతేనన్నారు. గతంలో పట్టణ ప్రజలపై చాలా రూపాల్లో భారం మోపారన్నారు. చెత్త, మురుగు, మంటినీటిపై కూడా పన్నులు వేసి సుమారు 10వేల కోట్లు వసూళ్లు చేశారన్నారు. అమృత్1, అమృత్2, ఏషియన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్స్ బ్యాంక్ ద్వారా నిధులు తీసుకొచ్చి దాని ని పక్కదారి పట్టించారని విమర్శలు చేశారు. ఈ బడ్జెట్లోనే నిధులు కేటాయించి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మి ంచాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలో 3.20 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్యూరిఫై చేస్తామంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి డమ్మీ మేయర్ వసీంను అడ్డం పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డాంన్నారు. దీనిపై విచారణ జరిపి.. డబ్బు రికవరీ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగిన వాటిపై మంత్రి నారాయణ స్పందిస్తూ కచ్చితంగా ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద

## భూ కబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి

### - అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వ హయాంలో రెవెన్యూకు సంబంధించి భూ కబ్జాలు, దౌర్జన్యాలకు, అక్రమాలకు పాల్పడిన వైసిపి నాయకులపై చర్యలు తీసు కోవాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అసెంబ్లీలో పేర్కొన్నా రు. బుధవారం 10వ రోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వ హయాంలో భూ యజమానికి తెలియకుండా భూ మార్పులు జరిగాయని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు సంబంధించిన రైతుల సాదారణ భూముల విషయంలో భయపెట్టి బలవంతంగా భూములు లాక్కున్నారని ఆమె అన్నారు. అందుకు ఉదాహరణగా చాలా ఉన్నాయని, గత ప్రభుత్వం ఏకపక్షంగా రీ సర్వే చేసి భూముల విస్తీర్ణం తగ్గించి హద్దులు మార్చేశారు. భూ హక్కు పత్రాల్లో అనేక తప్పులు దొర్లాయన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా భూ రిజిస్ట్రేషన్ జరగక మ్యూటేషన్లు నిలిచిపోయి రైతులు అల్లాడిపోయారన్నారు. వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వేలోని పొరపా ట్లను సరిచేసి కూటమి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తే కేవలం 15 రోజు ల్లోనే 1.69 లక్షల అర్జీలు వచ్చాయంటే గత ప్రభుత్వంలో రీ సర్వే జరిపిన తీరు గురంచి తేట తెల్లమైందన్నారు. ముక్యంగా ఎస్సీ నియోజకవర్గమైన శింగనమలలో కూడా అనేక మంది సంబం ధించిన భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని, రైతులకు తెలియకుండా భూముల పాసుపుస్తకాలు చేయించుకున్నారన్నారు. 2019-24 మధ్య కాలంలో జరిగిన దౌర్జన్య భూ ఆక్రమణలపై చట్టప రంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కోరారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ ఆసుపత్రి

### పాత ఆసుపత్రి భవనంలో అంతంత మాత్రమే సౌకర్యాలు - ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్న రోగులు నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవ విషయంలో దృష్టి సారించని ప్రభుత్వం

కంబదూరు, మార్చి 12, ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయంలో కంబదూరు మండల కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుతం ఉన్న పాత ఆసుపత్రిలో సౌకర్యాలు అంతంత మాత్రమే ఉండడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు రోజు ఆసుపత్రికి వచ్చే రోగులు వాపోతు న్నారు. ప్రతి రోజు గర్భిణీ స్త్రీ లు, బీపీ ,షుగర్ జబ్బులతో బాధపడేవారు పలు పరీక్షలు చేయించుకోవడానికి ఆసుపత్రికి వస్తూ ఉంటారు అయితే పాత ఆసుపత్రిలో గదుల సంఖ్య తక్కువగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. నిర్మాణం పూర్తి అయ్యి నెలలు గడుస్తున్న ప్రారంభానికి మోక్షం కలగకపోవడంతో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతన ఆసుపత్రి భవనంలో ఎప్పుడు వైద్య సేవలు అందుతాయో అని ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అవసరమైన గదులు, సామాగ్రి, సిబ్బ ంది సిద్ధంగా ఉన్న ఆసుపత్రి ప్రారంభోత్సవ విషయంలో సర్కార్ దృష్టి సారించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . కంబదూరు మండలంలోని 42 గ్రామాల నుంచి నిత్యం ప్రజలు పలు రోగాలతో ఆసు పత్రికి వస్తూ ఉంటారు. ప్రస్తుత మున్న ప్రభుత్వాసుపత్రిలో కొన్నిసార్లు సౌకర్యాలు సరిగా లేనందున ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకుని ప్రజలు వైద్య సేవలు చేయించుకుంటారు. అంతే కాకుండా ఆ మండలం కర్ణాటక సరిహద్దు ప్రాంతానికి సమీపంలో ఉండడంతో ఏదో ఒక రోడ్డు ప్రమాదంలో జరుగుతూ ఉంటాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు సరైన చికిత్స అందించడానికి పాత ఆసుపత్రి భవనంలో సౌకర్యాలు లేకపోవడంతో కళ్యాణదుర్గం తరలించాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు , ప్రభుత్వ పాలకులు స్పందించి నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించడంతోపాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



నిర్మాణం పూర్తయిన నూతన ఆస్పత్రి భవనం

## జగన్ తోనే అన్నీవర్గాల ప్రజలకు సంక్షేమం - మాజీ మంత్రి సాకే శైలజానాథ్

బుక్కరాయసముద్రం, మార్చి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో నవరత్నాలు సంక్షేమ పథకాలు యధావిధిగా అమలు కావాలన్న పేదరిక నిర్మూలన జరగాలన్న మరోసారి జగన్మోహన్‌రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నేత డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించి ,దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వైస్సార్సీపీ శ్రేణులతో కలసి మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైఎస్ఆర్సిపి ప్రజలందరికీ దీవెనలు, కార్యకర్తల సహకారంతో దేశంలోనే చరిత్ర సృష్టించింది అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యమన్నారు. కలిసికట్టుగా పనిచేసి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడానికి కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, గువ్వల పెద్దవెంకటరెడ్డి, నార్పల సత్యనారాయణ, రేకులకుంట మాజి సర్పంచు నారాయణస్వామి, ముసలన్న, బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, పూలనారాయణ స్వామి, నందినేని మల్లి, కాల్వ నారాయణ స్వామి, సత్తి, కాటమయ్య, జంతులూరు రామ్మెహన్‌రెడ్డి, బయపరెడ్డి, వరికూటి కాటమయ్య, నాగ, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ జెండా ఆవిష్కరిస్తున్న శైలజానాథ్,



వైయస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న శైలజనాథ్

## పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి శమంతకమణి

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన గుజ్జల చిన్నక్కమ్మ, చిన్న నాగముణి కుమారుడు బాబు లక్ష్మిముణేశ్వరి వివాహ వేడుకకు దుర్గాంజినేయస్వామి సన్నిధిలో జరిగిన బడదాసరి దేవమ్మ, కుళ్లాయప్ప అల్లుడు భార్గవ లావణ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, మాజీ ఎమ్మెల్యే యామినిబాల, బలపనూరు అశోక్, వారితోపాటు టిడిపి రాష్ట్ర నాయకులు ఆదినారాయణ, గంజే నాగరాజు, అబ్దుల్ జీలాన్, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో మాజీ మంత్రి శమంతకమణి

## కేటాయించిన లక్ష్యాల పూర్తికి అధికారులు వేగంగా పనిచేయాలి

### - వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 12 ప్రభాతవార్త

జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాల పూర్తికి క్షేత్రస్థాయిలో అధికారులు వేగంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిఎస్‌డబ్ల్యుఎస్, ఎంఎస్ఎంఈ సర్వే, తదితర అంశాలపై డిపిఓ, డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాల ను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిఎస్‌డ బ్ల్యుఎస్ ఫంక్షనరీలు ఈరోజు 82.34 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయడం జరిగిందని, ఇందులో యాడికి మండలంలో అతి తక్కువ గా 62.79 శాతం అటెండెన్స్ నమోదు చేశారని, సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేకు సంబంధించి వెంటనే పెండింగ్ పూర్తి చేయాలని, ఈ విషయమై అధికారులు మానిటర్ చేయాలని సూచించారు. మిస్సింగ్ సిటిజన్స్, ఎంప్లాయిస్, చిల్డ్రన్ వితౌట్ ఆధార్, పి4 సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సిటిజన్ సర్వే, క్యాప్చరింగ్ ఆఫ్ జియో కోఆర్డినేట్స్, ఏపి సేవా సర్వీసెస్, హౌస్ హోల్డ్ పెండింగ్ సర్వే, లెదర్ ఆర్డినెన్స్ సర్వే, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్‌ని పూర్తి చేసేలా దృష్టి పెట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు సకాలంలో జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాలలో పురోగతి వచ్చేలా వేగంగా పనిచేసేలా చూడా లన్నారు. ఆయుష్మాన్ భార త్, పిఎం జన్‌ఆరోగ్య యో జనయాప్‌ను ఏఎన్ఎంలు డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలన్నారు. జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాలకు సంబం ధించి ప్రతిరోజు సమీక్ష నిర్వహించడం జరుగుతు ందని, రోజువారిగా కేటా యించిన లక్ష్యాలను ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ ఏ.మలోల, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్‌పి సిఇఓ రామచంద్రారెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఎన్‌టిఆర్ వైద్య సేవట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కు మార్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, జిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## సమిష్టిగా కృషి చేసి ప్రజల్లో సైబర్, రోడ్డుసేఫ్టీ, డ్రగ్స్, ఉమెన్ నేరాలపై అవగాహన తెద్దాం - జిల్లా ఎస్‌పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 12 ప్రభాతవార్త

జిల్లాలో సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలు, క్రైం అగనెస్ట్ ఉమెన్, తదితర నేరాలపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు భాగస్వామ్యులు కావాలని ఎన్‌జిఒల ప్రతినిధులకు జిల్లా ఎస్‌పి పిలుపునిచ్చారు. జిల్లాలోని ఎన్‌జిఒల ప్రతినిధులతో జిల్లా ఎస్‌పి బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఇప్పటికే చాలా స్వచ్ఛంధ సంస్థలు జిల్లాలో వివిధ మార్గాల్లో ప్రజలకు స్వచ్ఛంధంగా సేవలు అందిస్తున్నారని ఈ సేవలతో పాటు పోలీసులతో కలిసి ప్రజల్లో సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలు, క్రైం అగనెస్ట్ ఉమెన్, తదితర నేరాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ నాలుగు అంశాలపై జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ వర్గాల ప్రజల సహకారం కూడా తీసుకుంటున్నాం. సైబర్ సురక్ష, తదితర వినూత్న కార్యక్రమాల ద్వారా అవగాహన చేస్తున్నామన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా వుండాలంటే ఎలాంటి సైబర్ నేరాలు జరుగుతున్నాయి, అవి జరగకూడ దంటే ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎస్‌పి వివరించడమే కాకుండా వివిధ మార్గాల ద్వారా అవగాహన చేయాలని కోరారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం, ట్రిబుల్ రైడింగ్‌కు దూరంగా వుండటం, మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేయకుండా వుండ టం, పరిమితికి మించి ప్ర యాణీకులను తరలించకు ండా వుండటం, తది తర నిబంధనలు పాటిం చేలా ప్రజల్లో చైతన్యం తేవాలని సూచించారు. గంజాయి మూలాలు పెకలించడానికి ఇటీవ లే ఈగల్ యాప్ ఆవిష్కరించి అన్ని జిల్లాలలో ఈగల్ టీమ్స్ వున్నాయని ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు వుంటే ఈగల్ బృందానికి లేదా సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం చేరవేయాలని సూచించారు. క్రైం అగనెస్ట్ ఉమెన్ నేరాలు కట్టడి చేయడమే ధ్యేయంగా జిల్లాలో చర్యలు చేపట్టామని, బాల్య వివాహాలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్, సోషల్ మీడియా దుష్ప్ర భావాలు, ఫోక్సో మరియు మహిళా సంరక్షణ చట్టాలు, తదితర అంశాలపై ఇప్పటికే అవగాహనలు చేయడం జరిగిందన్నారు. ఎన్‌జిఒలు ప్రత్యేక చొరవ చూపి చిన్నారుల నుండి మహిళల వరకు ఇబ్బంది పడకుండా చైతన్యం చేయాలని కోరారు. అనంతరం సైబర్ సురక్షలో భాగంగా ప్రజల్లో అవగాహన తేవడానికి తయా రు చేసిన పోస్టర్లను ఎస్‌పి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ సిఐ షేక్‌జాకీర్, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి జగదీష్



పాల్గొన్న అధికారులు

## అన్ని రంగాల్లో రాణిస్తున్న ఘనత మహిళలదే

### - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు - జెఎన్‌టియుఏలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణిస్తున్న ఘనత మహిళలకు దక్కుతోందని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జేఎన్‌టియుఏ ఆడిటోరియంలో బుధవారం ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు, ఎస్‌కెయు ఇన్‌చార్జ్ విసి అనితతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం విసి మాట్లాడుతూ.. మహిళలు క్రీడ, సైనిక, రం గాలలో భాగస్వాములు అవుతున్నారని, అన్ని రంగాల్లో మహిళల భాగస్వా మ్యాన్ని ప్రోత్సహిం చడం వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నా రన్నారు. ఎస్కేయూ ఇన్‌చార్జ్ విసి అనిత మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో మహిళలు పురుషులతో సమానంగా భాగస్వామ్యం గా పోటీ పడుతున్నార న్నా రు. అన్ని రంగాల్లో మహి ళలు రాణిస్తున్నారని పేర్కొ న్నారు. ఈ సందర్భ ంగా విద్యార్థినీలు నిర్వహిం చిన కర్యక్రమాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకు బహువతులను అందించారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, ఆచార్యులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

## గ్రానైట్, నల్లబండల పరిశ్రమల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

తాడిపత్రిటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రాంతంలోని గ్రా నైట్, నల్లబండల పరిశ్రమ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బు ధవారం అమరావతిలోని సచి వాలయంలో చిన్న పరి శ్రమల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివా స్‌ను కలిసి తాడిపత్రి ఎమ్మె ల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, గ్రానైట్, నల్లబండల పరిశ్రమల యజమా నులు విన తిపత్రం అందచేశా రు. ఈ సందర్భంగా సర్ చార్జీలు, రాయల్టీ, రాయితీలపై పరిశ్రమల యజ మానులు పడుతున్న ఇబ్బందులను మంత్రికి వివరించారు. ఈ విషయం పై మంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వంతో చర్చించి త్వరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.



మంత్రికి వినతిపత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి, గ్రానైట్ పరిశ్రమ యజమానులు

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో టెన్షన్...టెన్షన్...!

### ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వసూళ్ల టార్గెట్ రూ.46965.20 కోట్లు - ఫిబ్రవరి నాటికి రూ.28609.67 కోట్లు మాత్రమే వసూళ్లు మిగిలిన 32.55 శాతం రెవెన్యూ నెలాఖర్‌కు వసూళ్లు అయ్యేనా?

అనంతపురం న్యూటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

మార్చి నెల రావడంతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ఆ శాఖకు ప్రభుత్వం ఇచ్చిన రెవెన్యూ టార్గెట్ వసూళ్లలో కేవలం 68.45 శాతం మాత్రమే వసూళ్లు అయ్యింది. ఇక మిగిలిన 19 రోజుల్లో ఐదు రోజులు సెలవులు పోగా...మిగిలిన 14 రోజుల్లో 32.55 శాతం రెవెన్యూ వసూళ్లు చేయడం సాధ్యం అవుతుందోననది ఆ శాఖ అధికారులను కలవరపెడుతోంది. అనంతపురం జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ఏప్రిల్ నుండి మార్చి వరకు రూ.46965.20 కోట్లు రెవెన్యూ వసూళ్లు చేయాలని టార్గెట్ ఇచ్చింది. అందులో గత నెల ఫిబ్రవరి ఆఖర్ నాటికి రూ.28609.67 కోట్లు వసూళ్లు చేసి 68.45 శాతానికి చేరుకున్నారు. అందులో గుత్తి ఎస్ఆర్వో రూ.2170.78 కోట్లకు గాను రూ.1328.63 కోట్లు రెవెన్యూ వసూళ్లు చేయడంతో 68.77 శాతానికి చేరుకుంది. గుంతకల్లు ఎస్ఆర్వో రూ.3365 కోట్లుకు రూ.2013.86 కోట్లు వసూళ్లు చేసి 67 శాతానికి చేరుకుంది. కళ్యాణదుర్గం ఎస్ఆర్వో రూ.2360.35 కోట్లకు రూ.1663.04 కోట్లు వసూళ్లు చేసి 79.17 శాతానికి చేరుకుంది.

కణేకల్లు ఎస్ఆర్వో రూ.1151.63 కోట్లకు రూ.1024.95 కోట్లు వసూళ్లు చేసి 81.11 శాతానికి చేరుకుంది. పామిడి ఎస్ఆర్వో రూ.1600.76 కోట్లకు రూ.779.42 కోట్లు వసూళ్లు చేసి 54.71 శాతానికి చేరుకుంది. రాయదుర్గం ఎస్ఆర్వో రూ.2410.84 కోట్లకు రూ.1706.63 కోట్లు వసూళ్లు చేసి 79.54 శాతానికి చేరుకుంది. శింగనమల ఎస్ఆర్వో రూ.1331.99 కోట్లకు రూ.765.64 కోట్లు వసూళ్లు చేసి 64.59 శాతానికి చేరుకుంది. తాడిపత్రి ఎస్ఆర్వో రూ.5800.20 కోట్లకు రూ.2714.27 కోట్లు వసూళ్లు చేసి 52.58 శాతానికి చేరుకుంది. ఉరవకొండ ఎస్ఆర్వో రూ.1595.68 కోట్లకు రూ.1107.70 కోట్లు వసూళ్లు చేసి 78 శాతానికి చేరుకుంది. యాడికి ఎస్ఆర్వో రూ.773.72 కోట్లకు రూ.438.06 కోట్లు వసూళ్లు చేసి 62.16 శాతానికి చేరుకుంది. అనంత పురం ఆర్వో రూ.15885.49 కోట్లకు రూ.9498.84 కోట్లు సాధించి 67.19 శాతానికి చేరుకుంది. అనంతపురం రూరల్ ఎస్ఆర్వో రూ.851 8.40 కోట్లకు రూ.5772.28 కోట్లు వసూళ్లు చేసి 76.14 శాతానికి చేరుకుంది. మొత్తం 46965.20 కోట్లకు రూ.రూ.28609.67 కోట్లు వసూళ్లు చేసి 68.45 శాతానికి చేరుకుంది. మార్చి నెలలో నాలుగు వారాలకు రూ.5166.17 కోట్లకు రెండు వారాల్లో రూ.1049.42 కోట్లు వసూళ్లు చేసి 20.31 శాతానికి చేరుకుంది. మిగిలిన రూ.4117 కోట్లు రెవెన్యూ వసూళ్లు చేయాల్సివుంది. అంతే కాకుండా మరో తొమ్మిది ఎస్ఆర్వోలు గత నెలాఖర్‌కు రూ.24854.51 కోట్లకు రూ.19200.45 కోట్లు రెవెన్యూ వసూళ్లు చేసి 86.80 శాతానికి చేరుకున్నారు.

ఈ మార్చి నెలలో నాలుగు వారా లకు రూ.273 4.00 కోట్లు వసూళ్లు చేయాల్సి ఉండగా...అందులో రెండు వారాలకు రూ.579. 36 కోట్లు వసూళ్లు చేసి 21.19 శాతానికి చేరుకున్నారు. ఇక మిగిలిన రూ. 2155.36 కోట్లు రెవెన్యూ వసూళ్లు చేయాలి ్సవుంది. అయితే అన్ని ఎస్ఆర్వోలు రెవెన్యూ వసూళ్లు చేయడానికి ఇక 18 రోజు లు మాత్రమే గడువు వుంది. అందులోనూ (ఈనెల 14న హోలీ పండుగ, 16వ తేదీ, 23వ తేదీ, 30వ తేదీ ఆదివారాలు, 31న రంజాన్) ఐదు రోజులు సెలవులున్నాయి. ఆ సెలవు రోజులు పోగా కేవలం 14 రోజులు మాత్రమే పనిదినాలున్నాయి. అయితే ఆ పని దినాల్లో ఇంకా వసూళ్లు చేయాల్సిన రెవెన్యూ అప్పటి లోపు వసూళ్లు అవుతుందో లేదోనని ఆ శాఖ అధికారుల్లో టెన్షన్ మొదలైంది. అయితే ప్రభుత్వం ఇచ్చిన రెవెన్యూ టార్గెట్ వంద శాతం పూర్తి అవుతుందా? లేదా? అన్నది ఈ నెలాఖర్ వరకు ఆగాల్సిందే.

**సెలవు రోజుల్లో కూడా రిజిస్ట్రేషన్లు చేస్తాం : స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి పి.విజయలక్ష్మి**

జిల్లాలో 11 ఎస్ఆర్వోలు 46965.20 కోట్లకు గత నెలాఖర్‌కు రూ.2860.67 కోట్లు, ఈ నెలాలలో నాలుగు వారాలకు రూ.5166.17 కోట్లకు రెండు వారాల్లో రూ.1049.42 కోట్లు వసూళ్లు చేశారు. మరో 9 ఎస్ఆర్వోలు రూ.24854.51 కోట్లకు గత నెలాఖర్‌కు రూ.19200.45 కోట్లు వసూళ్లు చేశారు. ఈ నెలాలలో నాలుగు వారాలకు రూ.2734.00 కోట్లకు రెండు వారాల్లో రూ.579.36 కోట్లు వసూళ్లు చేశారు. మిగిలిన రెవెన్యూ వసూళ్లు చేయడానికి ఈ నెలాఖర్ వరకు గడువు వుంది. రెవెన్యూ టార్గెన్‌ను పూర్తి చేయడానికి సెలవు రోజుల్లో కూడా రిజిస్ట్రేషన్లు చేస్తున్నాము. ఈ విషయాన్ని క్రయ, విక్రయదారులు గమనించి సెలవు రోజుల్లో కూడా రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని కోరుతున్నాము. ఆ విధంగా రెవెన్యూ వసూళ్లకు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము.



డిఐజి పి.విజయలక్ష్మి

01ATP12F_01ATP12F.qxd 12-03-2025 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 13 మార్చి 2025 పేజీలు : 04

## జనసేన ఆవిర్భావ సభకు భారీగా తరలిన జనసైనికులు

### 80 వాహనాలు 6 బస్సుల ఏర్పాటు



**అనంతపురం వైద్యం మార్చి 12 ప్రభాతవార్త**

జనసేన పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ నెల 14న పిఠాపురంలో జరగబోయే జనసేన ఆవిర్భావ సభకు అనంతపురం జిల్లా నుండి అపూర్వ స్పందన లభించింది .జనసేన పార్టీ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించాలని పార్టీ ఆదేశానుసారం అనంతపురం పార్లమెంట్ సంబంధించిన జనసేన నాయకులు అనంతపురం నగరంలోని రాంనగర్ కార్యాలయం వద్ద నుండి సుమారు 80 వాహనాలు 6 బస్సులలో పిఠాపురం సభకు నేడు తరలి వెళ్లారు. కనివిని ఎరుగని రీతిలో ఆవిర్భావ సభ నిర్వహిస్తుండడంతో సభకు హాజరు కావాలని జనసైనికుల ఉత్సాహాన్ని జిల్లా జనసేన నాయకత్వం గ్రహించి తగిన ఏర్పాట్లు చేసింది. సభకు తరలి వెళ్లే వారికి వసతి, భోజనం ఏర్పాట్లను చేసినట్లు జనసేన పార్టీ అధ్యక్షులు టిసి వరుణ్ తెలిపారు. అనంతపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయడానికి నిర్వహించిన సన్నాహక సమావేశంలో జన సమీకరణ కోసం నియోజకవర్గ ల సమన్వయకర్తలు చేయాల్సిన విధివిధానాల గురించి తెలియజేసి జన సమీకరణ చేసినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా సుమారు 1000 మంది జనసైనికులు సభకు తరలివస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గుత్తి బాట సుంకులమ్మ ఆలయం వద్ద అనంతపురం పార్లమెంటుకు సంబంధించిన జనసేన నాయకులు, కార్యకర్తలు ఒకచోట కూడి అక్కడి నుండి పిఠాపురం సభకు తరలివెళ్లారు. వీరే కాక జిల్లా నుండి సుమారు 100 మంది పైగా నాయకులు సభా ప్రాంగణానికి వారం రోజులు ముందుకు చేరుకొని అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



## సింహవాహనంపై శ్రీవారి విహారం

**కదిరి, మార్చి 12 ప్రభాతవార్త**

శ్రీమత్‌ఖాద్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీవారు సింహవాహనంపై విహరించారు. ఉదయం యాగశాల నుంచి విచ్చేసిన శ్రీవారికి గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం శ్రీవారిని సింహవాహనంపై అధిరోహింపచేసి ఆలయ ప్రాంగణంలో కొలువు తీర్చారు. అనంతరం తిరువీధుల్లో విహరిస్తూ శ్రీవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులే ఆలయానికి వెళ్లాలి. వృద్ధులు, దివ్యాంగులు ఆలయం వద్దకు రాలేని వారి చెంతకు శ్రీవారే వెళ్లి భక్తులకు దర్శన బాగ్యం కల్పించారు.

**నేడు హనుమంత వాహన సేవ :**

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి నేడు గురువారం భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం నిత్య పూజ హోమాల అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు. సంధ్య సమయంలో హనుమంత వాహనంపై కొలువు తీరి శ్రీవారు తిరువీధుల్లో విహరిస్తారు.

## అనంత రైతుల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు పరిటాల సునీత కృతజ్ఞతలు

### పది ఎకరాలు వరకు డ్రిప్ సబ్సిడీ ఇవ్వడం పై హర్షం

**అనంతపురం, మార్చి 12, (ప్రభాతవార్త బ్యూరో)**

రాష్ట్ర రాజధాని అమరావతి లోని అసెంబ్లీ జీరో అవర్ లో బుధవారం రైతులకు సంబంధించిన చర్చ వచ్చిన సమయంలో రాప్తాడు ఎమ్మెల్యే సునీత సునీత మాట్లాడుతూ వ్యవసాయం మరియు అనుబంధ శాఖలకు సుమారు 13వేల 5వందల కోట్ల నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో రైతుల ఇబ్బందులు, సాగు విధానాల గురించి మాట్లాడారు. వాణిజ్య పంటలు ప్రధానంగా డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా పండించి, విదేశాలకు ఎగుమతులు చేస్తారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ తో...10ఎకరాలు లోపు పొలం ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు ఇచ్చారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్ల విధానంపై పూర్తిగా నిర్లక్ష్యం చేశారని.. 2019లో వారు అధికారంలోకి వస్తే.. 2022వరకు దీని ఊసే లేకుండా చేశారన్నారు. ఎన్నికల ముందు రైతుల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఉద్దేశ్యంతో 2022 నుంచి నామమాత్రంగా అమలు చేశారని విమర్శలు చేశారు. దానికీ కూడా 11వందల 50 కోట్ల వరకు బకాయిలు పెట్టారనే విమర్శలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో రైతుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే 10ఎకరాలలోపు పొలం ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ తో, ఎస్సీ ఎస్టీలకు వంద శాతం సబ్సిడీతో డ్రిప్ స్ప్రింక్లర్లు ఇవ్వడానికి అనుమతి ఇచ్చారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునిత

## మండే ఎండలో విద్యార్థుల పోరు

- జడ్పి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ
- వైసిపి యువత పోరుకు తరలి వచ్చిన విద్యార్థులు
- నిరుద్యోగ, విద్యార్థుల సమస్యలపై భారీ ర్యాలీ



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైసిపి నేతలు



విద్యార్థులతో కలిసి ర్యాలీలో అనంత వెంకటరామిరెడ్డి



ర్యాలీలో పాల్గొన్న వైసిపినేతలు, విద్యార్థులు

**అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన యువత పోరులో మండే ఎండను సైతం లెక్క చేయకుండా విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని తమ సమస్యల పరిష్కారం కోసం వైసిపి యువత పోరుకు మద్దతుగా నిలిచారు. విద్యార్థి యువత సమస్యను అజెండాగా వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో నగరంలోని జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదలతోపాటు నిరుద్యోగ యువతకు భృతి, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరణ వంటి డిమాండ్లతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జడ్పి కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు మండుటెండను సైతం లెక్క చేయకుండా ర్యాలీలోపాల్గొని మద్దతుగా నిలిచారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో పలు నియోజకవర్గాల సమన్వయ కర్తలు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితోపాటు నియోజకవర్గాల సమన్వయ కర్తలు మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ అందుతుండటంతో తమ పిల్లల విద్య తల్లిదండ్రులకు భారంగా కాకుండా ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులపై కళాశాలల ఒత్తిడి పెరిగిందన్నారు. తద్వారా అనేక మంది పేద విద్యార్థులు విద్యను మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదే విధంగా అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నిరుద్యోగభృతి అందిస్తామని హామీ ఇచ్చినా నేటికీ ఆ ఊసే ఎత్తక పోగా బడ్జెట్‌లో సైతం ప్రస్తావన తీసుకురాలేదన్నారు. అదే విధంగా పేదలకు మెడికల్ విద్యను అందించాలన్న సంకల్పంతో వైసిపి ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక మెడికల్ కళాశాలలు నిర్మాణం చేపట్టగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు చేస్తోందన్నారు. యువతపోరు విజయవంతంతోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంతోపాటు నిరుద్యోగ భృతి అందించి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, నియోజకవర్గాల సమన్వయ కర్తలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, తలారి రంగయ్య, వీరాంజినేయులు, మెట్టు గోవిందరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ఆలూరు సాంబశివారెడ్డి, యువజన విభాగం జోనల్, జిల్లా అధ్యక్షులు కొత్తకోట చక్రధర్‌రెడ్డి, సాకే చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, మేయర్ మహ్మద్ వసీంతోపాటు విద్యార్థి విభాగం జిల్లా నగరాధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, కైలాష్, పలు పార్టీల రాష్ట్ర, జిల్లా కమిటీల నేతలు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బీటెక్ మనుషుల హైటెక్ హంగామా..!

- సబ్ రిజిస్ట్రార్ల కక్కుర్తితో 'భూ'చోళ్ల నయావతారం
- యజమానులుగా పత్రాల సృష్టి..విలువైన భూములపై దృష్టి



రాయలచెరువులో జాతీయ రహదారి పక్కన రూ. 15 కోట్లకు పైగా విలువైన భూమి



ప్రస్తుత అనుభవ హక్కుదారులతో వాగ్వాదానికి దిగిన పులివెందుల వ్యక్తులు

**తాడిపత్రి, మార్చి 12, ప్రభాతవార్త**

నకిలీ పత్రాలు సృష్టించి ఇతరుల ఆస్తులు విక్రయిస్తూ ఇటీవల భూచోళ్ల నయావతారం ఎత్తారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాల్సిన కొందరు సబ్ రిజిస్ట్రార్లు కాసులకు కక్కుర్తిపడి అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ వివాదాలకు ఊతమిస్తున్నారు. నకిలీ పత్రాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు అసలైన హక్కుదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన అధికారులపై పెద్దగా చర్యలు ఉండకపోవడంతో భూచోళ్లు పేట్రేగిపోతున్నారు. భూహక్కులున్న యజమాని ప్రమేయం లేకుండానే కొందరు రిజిస్ట్రేషను అధికారులు ఎక్కడైనా(ఎనీవేర్) అనే అవకాశాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. యాడికి మండలంలో ఇలాంటివి ఇటీవల హెచ్చుమీరిపోతున్నాయి. రాయలచెరువులోని సర్వే నం. 650-బి4తో పాటు 650-సీ3, డీ4,ఈ3,ఎఫ్‌లలో అనంతపురం ఆర్వోలో అక్టోబరు 1వ తేదీన యాడికికి చెందిన కల్లుమడి గోపాల్ పేరుతో 5 సెంట్లు అక్రమ రిజిస్ట్రేషన్ చోటు చేసుకోవడం, పులివెందులకు చెందిన ఓ అధికార పార్టీ నాయకుని అనుచరులమంటూ ఓ అగ్రిమెంట్ తీసుకొని వచ్చి సదరు భూమి తమదేనంటూ పెద్ద హంగామా చేయడం మండల వ్యాప్తంగా కలకలం సృష్టించింది. జాతీయ రహదారిపక్కన ప్రస్తుత యజమానుల సమ్మతంతో సదరు స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం చేసుకుంటున్న వారి వద్దకు పదుల సంఖ్యలో వాహనాల్లో వచ్చి వెంటనే ఖాళీ చేయాలంటూ దౌర్జన్యానికి దిగరాయడం చర్చనీయాంశంగా మారింది. ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు వచ్చి గొడవ సద్దుమణిగేలా చేశారు.



మంగళవారం ఘర్షణకు దిగిన ఇరు వర్గాలు

### రాయలచెరువు ఘటనతో రచ్చకెక్కిన అక్రమాలు

యాడికి మండలం రాయలచెరువులోని చందన గేటుకు ఎదురుగా జాతీయ రహదారి పక్కనే ఉన్న సర్వే నంబర్లు 650-బి4, 650-సీ3, 650-డీ4, 650-ఇ3, 650-ఎఫ్‌లలో 1.02 ఎకరాల భూమి మాదాల చిన్న వెంకటరంగయ్య భార్య నాగలక్ష్మిదేవి పేరున ఉంది.రెవెన్యూ రికార్డుల మేరకు ఆమె కుమారులు అనుభవంలో ఉంటూ భూమి ముందు భాగంలో దుకాణాలకు అద్దెకిచ్చి జీవనం చేస్తున్నారు.డాక్యుమెంట్ నం.965-1983తో 23.12.1983లో చిన్న వెంకటరంగయ్యకు కొట్రికే పద్మావతి, ఈదర వెంకటేష్‌లు రిజిస్ట్రేషన్ చేయించినట్లు రికార్డులు చెబుతున్నాయి. వెంకటరంగయ్య మరణానంతరం అతని భార్య నాగలక్ష్మిదేవి పేరున ఖాతా నం. 62తో రెవెన్యూ రికార్డుల్లో కూడా వివరాలు నమోదయ్యాయి. ఆమె కూడా మరణించడంతో ఆమె ఇద్దరు కుమారులు ఈ భూమిని అనుభవించుకుంటున్నారు. 40 ఏళ్లకు పైగా మాదాల వెంకటరంగయ్య కుటుంబ అనుభవంలో ఉన్న ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 15 కోట్లకు పైగా ఉంటుంది. దీంతో కొందరు కబ్జాదారుల కన్ను ఈ భూమిపై పడింది. 5 సెంట్లు అక్రమంగా ఒకరు రిజిస్ట్రేషన్ చేసుకుంటే, సదరు భూమి పూర్వపు యజమాని వారసులతో అగ్రిమెంట్ చేసుకున్నామంటూ పులివెందులకు చెందిన నాయకుని అనుచరులు తరచూ భూమి వద్దకు వచ్చి దుకాణాదారులతో పాటు భూ యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మంగళవారం ఆరు వాహనాల్లో దాదాపు 40 మంది వరకు వచ్చి సదరు భూమిని తాము కొనుగోలు చేశామని, వెంటనే ఖాళీ చేయాలని దుకాణాదారులపై దౌర్జన్యానికి దిగారు. విషయం తెలుసుకున్న భూయజమానులు, వారి బంధువులు పెద్ద ఎత్తున అక్కడికి వచ్చి వాగ్వా దానికి దిగారు. ఆధారాలు చూపాలంటూ స్థానికులు పెద్ద ఎత్తున ఏకమవడంతో పులివెందుల వాసులు అక్కడి నుంచి పారిపోయారు.

### బీటెక్ రవి పేరు చెప్పి ఆగడాలకు ఆజ్యం

తమ విలువైన భూమిపై కన్నేశారని గ్రహించిన చిన్న వెంకట రంగయ్య కుమారులు భాస్కర్, రాఘవేంద్రలు భాగపరిష్కారం చేసుకొని తమ తల్లిపేరు నుంచి తమ పేరుకు మార్చుకుందామని ఎనీవేర్ అవకాశముందని గుత్తికి రిజిస్ట్రేషన్‌కు వెళ్లారు. అక్కడి రిజిస్ట్రార్‌ను, దస్తావేజు లేఖరిని తాము బీటెక్ రవి మనుషులమంటూ కొందరు ఫోన్ ద్వారా భయపెట్టి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆపేశారు. తమ భూములు తాము పంచుకుంటుంటే ఎవరో ఎందుకు ఆపేస్తున్నారని, యాడికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి ఆరా తీస్తే 9908020925 ఫోన్ నంబరు రాసి సదరు సర్వే నంబర్ల రిజిస్ట్రేషన్లకు ఎవరో అభ్యంతరం చెబుతున్నారని అక్కడి అధికారితో రాయించి వెళ్లినట్లు తెలిసింది. అప్పటి నుంచి భాగపరిష్కారం చేసుకోవడం కోసం, గ్రామకంఠం విస్తరణ పేరుతో రెవెన్యూ అధికారులు పట్టి ఉంచిన వివరాలను సరి చేసుకోవడం కోసం వారు తిరుగుతూనే ఉన్నారు. ఇంతలోనే ఈ ఏడాది జనవరి 7న ఒకసారి, ఈ నెల 11న మరోసారి సినీఫక్కీలో పెద్ద ఎత్తున జనం వచ్చి సదరు భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేయడంతో బాధితులకు మద్దతుగా పెద్ద ఎత్తున బంధువులు, స్థానికులు పోగవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎటువంటి ఆధారాలు లేకుండా దౌర్జన్యానికి పాల్పడటం పట్ల భూకబ్జాల పర్వం పల్లెలకు కూడా పాకుతోందని, ఎక్కడి పులివెందుల ఎక్కడి రాయలచెరువు ఇక్కడికి వచ్చి భూమిని ఆక్రమించుకోవడం ఏంటనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. దీనిపై బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయవడం, దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులు పత్తా లేకుండాపోవడం గమనార్హం.

## అనంత జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చే విధంగా చూడండి





వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, హాజరైన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు

**అనంతపురం వ్యవసాయం, మార్చి 12 ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చే విధంగా చూడాలని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. బుధవారం అనంతపురం హార్టికల్చర్ కార్యాలయంలో ప్రాథమిక, వ్యవసాయ అనుబంధ శాఖల అయినటువంటి పట్టు పరిశ్రమ, పశుసంవర్ధకశాఖ, ఉద్యానవన శాఖ, ఏపిఎంఐపి, సిరి కల్చర్, మార్కెటింగ్, ఫిషరీస్, కో-ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని ఆదేశించారు. గత నెలలో జరిగిన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో ఎంఓయూలు చేసుకున్న వివిధ కంపెనీలతో సంప్రదింపులు జిరిపి ఆ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చే విధంగా అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. అనంత హార్టికల్చర్ కాంప్లెక్స్ సంబంధించి జరగబోయే కలెక్టర్ సమావేశం నందు గౌరవ ముఖ్యమంత్రిగారికి వివరించే అవకాశం ఉంటుందని కావున అధికారులు దీనిపై దృష్టి పెట్టి పనులు వేగవంతంగా చేసేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ అన్యువల్ ఈవెంట్‌గా చేయాలని ప్రభుత్వానికి ఒక డిఓ లెటర్‌ను తయారుచేసి పంపాలని అధికారులకు ఆదేశించారు. 2024-25ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్లాంటేషన్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్, చిన్న నర్సరీలు, కొత్త గార్డెన్స్, వ్యక్తిగత వ్యవసాయ చెరువులు, నీటి వనరులు, కమ్యూనిటి ఫార్మ్ పండ్లు, ఏర్పాటు రక్షిత సాగునీరు ఇంటిగ్రేటెడ్ పోస్టు హార్వెస్ట్ మేనేజ్మెంట్ ప్యాక్ హౌస్‌లు, ఇంటిగ్రేటెడ్ పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ రైపెనింగ్ ఛాంబర్స్, సోలార్ కోల్డ్ రూమ్‌లు, మార్కెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు గ్రామీణ మార్కెటింగ్, హార్టికల్చర్ మేకనైజేషన్, తైవాన్స్ ప్రేయర్లు, కూరగాయల విత్తనాలు, శాశ్వత పెండాల్స్, అయిల్ ఫార్మ్ తదితర అంశాలపై అధికారులకు దిశ నిర్దేశం చేసి నిర్దేశించిన కాల వ్యవధిలోపల పనలు లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మైక్రో ఇరిగేషన్ సంబంధించి 18వేల హెక్టార్లకు గాను ఇప్పటివరకు కేవలం 10వేల హెక్టార్లు మాత్రమే పూర్తి చేశారని ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను పూర్తి చేయాలని మైక్రో ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అనంతపురం జిల్లా నందు సిరికల్చర్ ప్రతి సంవత్సరం తగ్గుముఖం పడుతోందని ఇందుకు కారణాలను సంబంధిత సెరికల్చర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. వచ్చే సంవత్సరం లోపు సిరికల్చర్ విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు తగిన ప్రణాళికలను తయారు చేయాలని అధికారులను కోరారు. ఏపి మూర్కెట్‌కు సంబంధించి కందులు కొనుగోలు పై ఏ విధంగా కొనుగోలు చేస్తున్నారు అధికారుల వద్ద నుండి సమాచారాన్ని అడిగి తెలుసుకుని తగు సూచనలు అందించారు. పప్పు శెనగ పంటకు కనీసం మద్దతు ధరతో కొనుగోలు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని సంబంధిత రైతులు రైతు సేవా కేంద్రాలలో తమ పేరన్లను నమోదు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏడి మార్కెటింగ్ సత్యనారాయణ, ఏపి మార్క్ఫెడ్ పిడి పెన్నేశ్వరి, సిరికల్చర్ అధికారులు, మండల స్థాయి వ్యవసాయశాఖ అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

- యువత పోరులో వైసీపీ నాయకులు విమర్శలు



ర్యాలీగా వస్తున్న వైసిపి నాయకులు

**పుట్టపర్తి టౌన్, మార్చి 12, ప్రభాతవార్త**

విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వైసీపీ నాయకులు విమర్శించారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. మొదట ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్,మాజీ ఎమ్మెల్యే లు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మడకశిర, హిందూపురం, కదిరి ఆ పార్టీ ఇన్చార్జిలు ఈరలకప్ప, దీపిక, మక్బూల్ బాషా తదితరులతో కలెక్టరేట్ వద్దకు ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని, విద్యా దీవెన,వసతి దీవెన అమలు పరచాలని, యువకులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత,రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోని కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకం చవిచూస్తోందన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పోలీసులు పెద్ద ఎత్తున కలెక్టరేట్ వద్ద మొహరించారు.

కేటాయించిన లక్ష్యాల పూర్తికి అధికారులు వేగంగా పనిచేయాలి
జగన్ తోనే అన్నీవర్గాల ప్రజలకు సంక్షేమం - మాజీ మంత్రి సాకే శైలజానాథ్
4 >>